హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

గ్రామాల్లో మౌలిక వసతులకు కృషి

జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, మార్చి 13 : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తున్నట్లు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చీటూరు, సిరిపురంలో జడ్పీటీసీ నిధుల నుంచి, మంథోనిగూడెం, జీడికల్ గ్రామాల్లో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నిధుల నుంచేగాక వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నిధుల నుంచి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఆయన వివరించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, నాయకులు గుర్రం బాలరాజుగౌడ్, వేముల కృష్ణారెడ్డి, దూసరి గణపతి, బోయిని రాజు, సత్యనారాయణ, మర్రి భాస్కర్‌రెడ్డి, బర్ల మాధవికుమార్, ఉప్పల మధు, అంతగల్ల రాంచందర్, అయిల రమేశ్, బుషిగంపల ఆంజనేయులు, ఓరుగంటి రాజు, లక్ష్మారెడ్డి, సోమయ్య, నరేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న లక్ష్మణ్

బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ

రఘునాథపల్లి, మార్చి 13 : మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్ షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన సమాజ సేవకుడు గుర్రాల లక్ష్మణ్ స్పందించారు. బుధవారం స్థానికులతో కలిసి బస్‌షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గతంలో గుర్రాల లక్ష్మణ్ శ్మశాన వాటిక వద్ద వాటర్ ట్యాంక్ నిర్మించడంతోపాటు గ్రామ అభివృద్ధికి రూ.10వేలు విరాళం అందించారు. తాజాగా మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం బస్‌స్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడంతో లక్ష్మణ్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేశ్, పెదగోని ఉప్పలయ్యగౌడ్, పెద్దగోని యాదగిరి, రాసమల్ల కొమురయ్య, సింగపురం రవి, జీడి కంటి రాములు, నూనెముంతల యాకస్వామి, గోనె సుధాకర్, మరికుక్కల రాజు, చెంచు మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, గాదెపాక యాదగిరి, కొయ్యడ స్వామి, పెండ్లి భాస్కర్‌రెడ్డి, బత్తిని మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

ఉపేందర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్‌ను బుధవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో 'పుట్స్ స్పైన్ ఫిక్సేషన్ సర్జరీ' చేసుకున్న ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని పల్లా అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఉపేందర్‌ను వైద్య చికిత్స కోసం రూ.లక్షా50 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని ఎమ్మెల్యే పల్లా ఇదివరకే కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఏ అవసరమున్నా పార్టీ తరపున ఆదుకుంటామని పల్లా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, మల్లిగారి చంద్రకళారాజు, వడ్లకొండ మాజీ సర్పంచ్ బొల్లం శారద, గుర్రం నాగరాజు, నీల యాదగిరి, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, యాకూబ్ పాషా, సతీశ్, కన్నారపు పరశురాములు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నీషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఎమ్మెల్యే క్షమాపణ చెబితే సరిపోదు

- ఎకరాకు రూ.20వేలు పరిహారం ఇప్పించాలి
- ప్రభుత్వానికి బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

దేవరుప్పులలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, మార్చి 13 : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా పంటలకు సాగునీరందక ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయిన తరుణంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి క్షమాపణ చెబితే సరిపోదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎకరాకు రూ.20వేల చొప్పున నష్ట పరిహారం ఇప్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెల రోజుల ముందే రిజర్వాయర్ల నుంచి సాగునీరు విడుదల చేస్తే పంటలు ఎండిపోయేవి కావన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు నీరు లేక రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రజా నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శిస్తుంటే కొందరు కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడాన్ని వారు నిరసించారు. ఎర్రబెల్లి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడిన తర్వాతే పంటలకు నీరు విడుదల చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు బస్వ మల్లేశ్, ధరావత్ రాంసింగ్, జోగు సోమనర్సయ్య, శీల తిరుమల్లేశ్, అంబాల యాకన్న, గాదరి శ్రీకాంత్, కారుపోతుల అంజయ్య, నగేశ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

11వ రోజు 96.79 శాతం మంది విద్యార్థుల హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 13 : ఇంటర్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 11వ రోజు బుధవారం జిల్లాలోని 18పరీక్ష కేంద్రాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1 పరీక్షలు నిర్వహించారు. జనరల్ విభాగంలో విద్యార్థులు 3,593 మంది హాజరుకావాల్సి ఉండగా 3,506 మంది పరీక్ష రాశారు. 87మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 681మంది హాజరుకావాల్సి ఉండగా 631 మంది పరీక్ష రాశారు. 50మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్, ఒకేషనల్ విభాగం కలిపి ఫస్టియర్‌లో 96.79 హాజరుశాతం నమోదైంది. నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు. స్టేషన్ ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మోడల్ జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు.

కార్పొరేషన్ల ఏర్పాటుపై పలువురి హర్షం

బచ్చన్నపేట, మార్చి 13 : కులవృత్తుల వారీగా, ఓబీసీలకు వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని పలువురు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బేడబుడిగ జంగం జిల్లా నాయకుడు సిరిపాటి మదనయ్య, యాదవ సంఘం నేత దిడ్డిగ రమేశ్, మున్నూరుకాపు సంఘం నుంచి జంగిటి విద్యానాథ్, పెరిక సంఘం నుంచి దాచెపల్లి నర్సింగరావు, రెడ్డి సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలోని అన్ని కుల సంఘాలను బలోపేతం చేసేందుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడం ఆనందకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్పొరేషన్ల ద్వారా ఆయా కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని వారు తెలిపారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

గుడుంబాతో పట్టుబడిన వ్యక్తిని చూపిస్తున్న పోలీసులు

నర్మెట, మార్చి 13 : మండలంలోని సూర్యబండతండాకు చెందిన ఓ వ్యక్తి గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారంతో బుధవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. సూర్యబండతండాకు చెందిన కేలోత్ రమేశ్ గుడుంబా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో హెడ్ కానిస్టేబుల్ వేణు, కానిస్టేబుళ్లు ధనుంజయ్, రహమత్ అలీ తండాకు చేరుకుని పరిశీలించారు. వాటర్ ట్యాంక్ వద్ద రమేశ్ క్యాన్‌లో 6లీటర్ల గుడుంబా కలిగి ఉండడంతో అతడిని విచారించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్రీడాకారులకు అసోసియేషన్ అభినందన

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 13 : కబడ్డీ అసోసియేషన్ సహకారంతో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులను అసోసియేషన్ అభినందించింది. ఈ మేరకు అసోసియేషన్ చైర్మన్ వై కుమార్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, సహాయ కార్యదర్శి టీ వెంకటేశ్వర్లు క్రీడాకారులను అభినందించారు. ఈనెల 16నుంచి 20వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులు హాజరువుతారని వారు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

సెల్ ఫోన్ అప్పగిస్తున్న సీఐ

జనగామ చౌరస్తా, మార్చి 13 : జనగామ పట్టణం సంజయ్‌నగర్ ఏరియాకు చెందిన రాజు వారం రోజుల క్రితం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి సీఈఐఆర్ సాంకేతిక సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సేకరించారు. ఈ నేపథ్యంలో బుధవారం బాధితుడు రాజుకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, మార్చి 13 : కొన్నె గ్రామానికి చెందిన చెవిటి రజినీకాంత్ ప్రమాదవశాత్తు జారి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని బీఆర్ఎస్ నేత కోడూరి శివకుమార్ బుధవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో తేలు శ్రీనివాస్, పిట్టల బాలరాజు, పిట్టల శివకుమార్, చెవిటి శ్రీకాంత్, పసుల రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు, మార్చి 13 : ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ముత్యం రాజేందర్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వంగాలపల్లి మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్‌నాయక్ నేతృత్వంలో మొక్కను అందించి సత్కరించారు. ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. మాజీ ఉపసర్పంచ్ అమంచ రవి, బీఆర్ఎస్ నాయకులు ఆరూరి దాసు, చిట్యాల దావీద్, యూత్ మండల ఉపాధ్యక్షుడు రవిచందర్ పాల్గొన్నారు.

16న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, మార్చి 13 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 16న ఉదయం 10.30గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ అపోలో హోమ్ హెల్త్ కేర్ సంస్థలో హోమ్ కేర్ నర్సెస్ మేల్/ఫిమేల్ పోస్టులు (50), క్రీమ్ స్టోన్ కంపెనీలో టీమ్ మెంబర్స్ మేల్ (100), మేల్ షిఫ్ట్ మేనేజర్ (20), మేల్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (40), మేల్ స్టోర్ మేనేజర్ (10) పోస్టుల కోసం జిల్లాలో ఎస్సెస్సీ, ఇంటర్, జీఏడీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18నుంచి 30ఏళ్లలోపు ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులు, కలర్ పాస్ ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జే గీతను సెల్ నంబర్ 7995430401లో సంప్రదించాలని ఉమారాణి తెలిపారు.

శ్మశాన వాటికలో నీటి సౌకర్యానికి కృషి

బోరు పనులను ప్రారంభిస్తున్న మేడ కల్యాణి

దేవరుప్పుల, మార్చి 13: మండలంలోని నీర్మాల దళిత కాలనీ శ్మశాన వాటికలో ఎస్ఎఫ్‌సీకు చెందిన రూ.2లక్షలు వెచ్చించి బోరు, మోటరుతో నీటి వసతి కల్పిస్తున్నట్లు ఎంపీటీసీ మేడ కల్యాణి తెలిపారు. ఈ మేరకు గ్రామంలోని శ్మశాన వాటికలో బోరు పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. కల్యాణి మాట్లాడుతూ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎస్సీ కాలనీ ప్రజల కోరిక మేరకు శ్మశాన వాటికలో నీటి వసతికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య, మేడ మైసయ్య, ఎండీ అబ్బాస్, ఎడ్ల రవి, కాడబోయిన సోమయ్య, కాసర్ల మల్లారెడ్డి, మేడ రాంచందర్, నల్ల మనోజ్, నల్ల రామ్‌దయాకర్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధుల నివారణ

విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న అధికారులు

జనగామ చౌరస్తా, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చర్మ వ్యాధుల నివారణపై వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. డాక్టర్ వీరాంజనేయులు నేతృత్వంలో పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సౌజన్య, ఫార్మాసిస్ట్ ప్రసాద్, వెలంగిని, ఏఎన్ఎం రజిత, అనూష పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాలు

రేణుకా ఎల్లమ్మ ఆలయానికి వస్తున్న కాలనీవాసులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 13 : నియోజకవర్గ కేంద్రంలోని మోడల్ కాలనీలో రేణుకా ఎల్లమ్మ తల్లికి కాలనీవాసులు బోనాలు సమర్పించారు. 1999లో నాడు మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి మోడల్ కాలనీ ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 300కుటుంబాలు ఉంటున్నాయి. నెల రోజుల క్రితం కాలనీకి చెందిన ఒక వ్యక్తికి ఒకే ప్రాంతంలో పలుమార్లు బంగారు వర్ణంలో పాము కనిపించడంతో తాత్కాలికంగా రేణుకా ఎల్లమ్మ గుడిని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో డప్పు చప్పుళ్లతో అమ్మవారి ఆలయం వరకు బోనాలు తీసుకెళ్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి అంజయ్య, కందికొండ సంపత్‌కుమార్, పబ్బరాజు, వెంకటేశ్, రాజేశ్వర్, అమరేందర్‌రెడ్డి, సత్తయ్య, రాజన్న, లక్ష్మణ్, ఫారం అనిల్, నరేశ్, రాకేశ్, కౌషిక్, గట్టు కుమార్, తిరుపతి, తిరుమల, మాధవి, పద్మ, ఎల్లమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు తరలిస్తే కేసులు : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 13 : వాహనాల్లో గంజాయి, మత్తు పదార్థాలు తరలిస్తే దీనికి కారణమైన వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ ముస్క రాజు అన్నారు. బుధవారం శివునిపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఎస్సై నాగరాజు, సీఆర్‌పీఎఫ్ సీఐ వైసీహెచ్‌కే రావు, ఎస్సై పెర్మల్‌తో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ ముస్క రాజు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వాహనాల తనిఖీ చేపట్టామని వివరించారు. వాహనాల్లో మద్యం, ఎక్కువ మొత్తంలో డబ్బును తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

భూమి పూజ చేస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు

డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ

పాలకుర్తి, మార్చి 13 : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో రూ.3లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులకు బుధవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో డ్రైనేజీ నిర్మాణం సరిగా లేకపోవడంతో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మదార్‌కు కేటాయించిన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు కమ్మగాని నాగన్న, పెనుగొండ రమేశ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

- నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 13 : పదో తరగతి పరీక్షలను ఈ నెల 18నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 'పదో తరగతి' వార్షిక పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్‌తోపాటు సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పది పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 3,138 మంది బాలురు, 3,560మంది బాలికలు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన మంచినీరు, టాయిలెట్స్ వసతి కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు తమ వెంట సెల్‌ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పరీక్ష పేపర్లను పోలీసు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద ఇద్దరు ఏఎస్సైలు, సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం, ఇద్దరు ఆశవర్కర్లను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్ నంబర్ 6304062768 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాము, ఏసీపీ దామోదర్ రెడ్డి, డీపీవో రంగాచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై సర్కారును నిలదీయాలి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి ఎర్రబెల్లి, పల్లా సుందర్‌రామిరెడ్డి

దేవరుప్పుల, మార్చి 13: రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ఈ విషయంలో ఆందోళనలు కొనసాగించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ సమావేశం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రామిరెడ్డి హాజరై కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సాగునీటి సమస్యపై కొద్ది రోజులుగా దేవరుప్పులలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించడం సరైనదని కేసీఆర్ తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సంత్ రవిదాస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

జనగామ చౌరస్తా, మార్చి 13 : జనగామ పట్టణం 30వ వార్డులో సమగర మోచి (సంత్ రవిదాస్) భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రేమలతా రెడ్డి, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, నీల యాదగిరి, గుర్రం నాగరాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం

పాలకుర్తి, మార్చి13: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జీడి సమ్మయ్య కూతురు జీడి మహాలక్ష్మి-పెండ్యాల అనిల్‌కుమార్ వివాహం బుధవారం జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మరోవైపు ఎడవెల్లి పెద్దాపురం కుమారుడి వివాహానికి ఎర్రబెల్లి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. శాతాపురంలో సంతోష్ గృహప్రవేశం చేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లయ్య అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా దయాకర్‌రావు పరామర్శించారు. ఆయన వె